# టీడీపీ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట

**(తరువాయి)** అలాగే 7,8,9 తరగతులు చదివే బాలికలకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.తన తల్లి కట్టెలపొయ్యితో వంటవార్పు చేస్తున్న సమయంలో కళ్లకు నీళ్ల వచ్చేవని దానిని అలాగే గుర్తుపెట్టుకుని తాను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి మహిళకు ఇలాంటి పరిస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో దీపం పథకం ద్వారా వంటగ్యాస్ సిలిండర్లను పరిచయం చేయడం జరిగిందని తెలిపారు.అలాగే గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లులేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వ్యక్తిగత మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు.అలాగే గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారికి పెళ్లికానుకలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే ఒకపూట తిని మరోపూట తినలేని నిరుపేదలను పరిగణనలోనికి తీసుకుని అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిరుపేద గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే అద్దెకు వాహనాలు తీసుకుని వెళ్లే పరిస్థితి ఉండేదని కాని టీడీపీ ప్రభుత్వం వచ్చాక వారి కోసం తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తామని చెప్పి ఇప్పుడు అన్ని ధరలు పెంచి ప్రజలను ముఖ్యంగా మహిళలను కూడా మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జగన్‌మోహన రెడ్డి అధికారంలోకి వస్తే మద్యాన్ని దశల వారిగా నిషేధిస్తామని చెప్పి ఇప్పుడు మద్యంషాపులను దశలవారిగా పెంచుకుంటూ పోతున్నారని,గతంలో ఉండే మద్యంకాకుండా ఇప్పుడు నాసిరకం మద్యాన్ని తీసుకువచ్చి దాన్ని గతంలో ఉండే ధర కంటే రెండు రెట్లు ఎక్కువగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నరన్నారు.ఈ మద్యం తాగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.అలాగే మద్యం పై వచ్చే ఆదాయాన్ని చూపి రూ.14వేల కోట్ల అప్పులు తీసుకువస్తున్నారని ఆయన అన్నారు.ఈ మద్యం అధిక ధర ఉండడంతో ప్రజలు గంజాయికి అలవాటు పడుతున్నరన్నారు. ఈ గంజాయి తాగి వారు మహిళల పై అత్యాచారయత్నాలకు పాల్పడుతున్నరని ఆయన ఆరోపించారు.అలాగే మహాశక్తి సూపర్‌సిక్స్ లో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రూపొందించిన మేనిఫెస్టోలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.తల్లివందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.18-59 సంవత్సరాలోపు ఉన్న మహిళలకు నెలకు రూ.1500ల చొప్పున సంవత్సరానికి రూ.18వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు లేక నాలుగు వంటగ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు.అదే విధంగా బీసీ ఇందిరారెడ్డి మహాశక్తి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించినప్పుడు ప్రతిఒక్కరు రోడ్లు బాగలేవని, నీటి సమస్య ఉందని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆమె తెలియజేశారు.కావునా మహిళలందరూ ఇప్పటికైనా మేల్కొని రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అలాగే బీసీ జనార్దన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆమె సూచించారు.బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం అనంతరం నారా చంద్రబాబు నాయుడు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్వగృహానికి వెళ్లడంతో మాజీ ఎమ్మెల్యే బీసీ దంపతులు,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి శాలువకప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోట్ల సుజాతమ్మ,గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్,టీడీపీ పట్టణ అధ్యక్షులు బురా నుద్దీన్, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,పివి కుమార్‌రెడ్డి, బొబ్బల మద్దిలేటిరెడ్డి,నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి,గుళ్లదుర్తి హరి,లాయర్ నాగేంద్రారెడ్డి,బొబ్బల మదన్‌భూపాల్‌రెడ్డి, కొలిమి గుండ్ల మూల రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావినతులకు తక్షణ పరిష్కారం

**(తరువాయి)** ఇచ్చేవారని ఇప్పుడు రూ.3 వేలు ఇస్తున్నారని రూ.5 వేలు ఇప్పించాలని కోరారు.గోస్పాడు ఎస్సీ కాలనీలో ఇళ్ళపక్కనున్న కాల్వల్లో పూడిక తీయకపోవడం వల్ల మురికినీరు, విషపురుగులు ఇళ్ళల్లోకి వస్తున్నాయని పరిష్కరించాలని కోరారు. ఇంకా 29 మంది ఆర్జీదారులు తమ సమస్యలను పరిష్కరించేందుకు ఆర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, ఎంపీపీ ఆర్థర్ సైమన్, ఎంపిడిఓ భాస్కర్, తహశీల్దార్ విజయశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అదుపులోకి వస్తున్న.. అతిసార..!

**(తరువాయి)** అతిసారా రావడంపై అరాతీశారు. స్పందించిన అయన పారుమంచాల, జూపాడుబంగ్లా బ్రాహ్మణ కొట్కూరు ప్రాథమక అరోగ్యకేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బంది పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రం చేరుకుని వైద్యసేవలు అందించాలనీఅదేశించారు. దీంతో గురువారం వైద్యసిబ్బంది అతిసార సోకినవారికి వైద్య చికిత్సలు చేస్తుండగా సిబ్బంది గ్రామాల్లో పర్యటించి అతిసారాపై అవగాహన కల్పించారు. కాచివడబోసి చల్లార్చిననీటిని తాగాలనీ, పరిసరాలను పరిశభ్రంగావుంచుకోవాలనీ, అప్పుడప్పుడు తయారు చేసుకుని భోజనం చేయాలనీ ప్రజలకు సిబ్బంది వీదుల్లో పర్యటిస్తూ తెలియజేస్తున్నారు. త్రాగునీటివల్ల అతిసారా ప్రభలిందనీ నీటిసరఫరా బంద్‌చేయించి సమస్యఎక్కడ ఉత్పన్నం అయిందో తగిన చర్యలుతీసుకోవాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నీటిని పరీక్ష నిమిత్తం ల్యాబరేటరీకి పంపించారు. అతిసార విజృంభించించిన సమాచారం తెలియడంతో జిల్లా అధికార యంత్రాం గమంతా పగిడ్యాలకు తరలివచ్చారు.అంజనేయనగర్ బోరు నుండి పగిడ్యాల మోడల్‌స్కూల్ వద్ద ఉన్న బావిలోకి నీటిని పైపులైన్‌ద్వారా సరఫరా చేస్తారు, అదేవిధంగా అంజనేయనగర్ వాటర్ తాగిన బీరవోలు గ్రామస్తులకు అతిసారా సోకిందనీ అనుమానంతో అంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాలకు నీటిని ఎంపిడిఓ బివి.రమణ సరఫరా నిలిపివేశారు. త్రాగేందుకు మాత్రం ఆర్‌ఓ ప్లాంట్ నుండి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిఎల్ఎస్ఆర్, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను పంచాయతీ సిబ్బందిచేత శుభ్రంచేయించడంతోపాటు క్లోరినేషన్ చేయిస్తున్నట్లు ఎంపిడిఓ బివి. రమణ తెలిపారు. నీటిసరఫరా నిలిపివేసినందున అతిసరా అదుపులోకి వస్తుందనీ, 95మందికి అతిసా వచ్చిందనీ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. మూడు రోజుల నుండి రాత్రిపగలు తేడాలేకుండా వైద్యసిబ్బంది అతిసార వ్యాధిసోకిన వారికి చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఎంపిడిఓ బివి.రమణ, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకుతగిన చర్యలు చేపట్టారు. అతిసారా సోకిన వారికివైద్యచికిత్సలు ప్రాథమిక అరోగ్యకేంద్రంలో జిల్లా ఉప వైద్యాధికారి కాంతారావు నాయక్, వైద్యాధికారులు డాక్టర్ యశశ్వని, మద్దిలేటి, పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ అనిల్ కుమార్ సిబ్బంది వైద్యసేవలు అందిస్తున్నారు. అతిసారా అదుపులోకి రావడంతో అయా గ్రామాల ప్రజలు, అరోగ్యసిబ్బంది ఊపిరిపీల్చుకుంటున్నారు.

# వైకాపా క్యాడర్.. కాకుబళ్‌కి కౌంటర్..!

**(తరువాయి)** వైకాపా నాయకులు మాట్లాడుతూ మొదటగా సొంత డబ్బులు చార్జీలకు వగైరా పెట్టుకుంటున్నారు దానికి మేము కూడా నగేష్‌కి మద్దతు తెలుపుతున్నామని పొంతనలేని సమాధానాలు చెప్పిన వైకాపా క్యాడర్‌కు ప్రభాతవార్త మరిన్ని ప్రశ్నలు అడిగే సరికి కనువిప్పు కలిగి ఎన్ఆర్ఐ వ్యక్తి సేవలు చేస్తుంది ఆరోగ్యశ్రీలోనే అని తెలుసుకుని సేవలు చేయాలంటే నీ డబ్బులతో చేయి మేమేమీ అడ్డుకోము మరోమారు ఆరోగ్యశ్రీ పేరుతో క్యాంపులు ఏర్పాటు చేస్తే మా యాక్షన్,రియాక్షన్ ఉంటుందని మండిపడ్డారు. నీ దగ్గర అంత డబ్బు ఉంటే పేదప్రజలకు ఏమైనా చేసుకో మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే మాత్రం ఉపేక్షించేది లేదని నగేష్ కాకుబళ్‌ను హెచ్చరించారు. భవిష్యత్తులో క్యాంపులు ఏర్పాటు చేస్తామని ప్రస్తుతం ఆదోని మధు హాస్పిటల్‌కి మన ఎమ్మెల్యే సాయి చొరవతో ఆరోగ్యశ్రీ సేవలు వచ్చాయని నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ పేరుతో ఎవరైనా సొంత సేవలు అని వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దేవా,సింహం నాగేంద్ర,వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.119కోట్ల అవినీతి మీద టీడీపీ నాయకులు ఎందుకు మాట్లాడడంలేదు

**(తరువాయి)** షెల్ కంపెనీల ద్వారా రూ.119కోట్లను తమ అనుచరుడు,పర్సనల్ సెక్రటరీ అయిన పెండ్యాల శ్రీనివాస్ ద్వారా మొత్తం చంద్రబాబు నాయుడికి ఇవ్వడం జరిగిందని ఈడీ శాఖ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే మరింత అవినీతి బాగోతం చిట్టా మొత్తం బయటకు వస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.రూ.119కోట్ల అవినీతి బాగోతంలో ఐటీ శాఖ ద్వారా తనకు ఎక్కడ నోటీసులు వస్తాయోనని ముందే తెలుసుకున్న చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళికబద్ధంగా పుంగనూరులో రావణకాష్టంలా రెచ్చగొట్టే ప్రసంగంతో చంద్రబాబు నాయుడు అక్కడ దుశ్చర్యాలకు పాల్పడడం జరిగిందన్నారు.అలాగే ఎక్కడికి వెళ్లినా కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, మంత్రులను,శాసనసభ్యులను అసత్య పదజాలాలతో ప్రసంగాలు చేయడం దీన్ని బట్టి చూస్తుంటే చంద్రబాబు నాయుడు ఎంత ఫ్రస్టేషన్‌లో ఉన్నారో తెలిసిపోతుందని చెప్పారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రూ.119కోట్ల అవినీతి బాగోతాన్ని ప్రజలు మరచిపోవాలని చంద్రబాబు నాయుడు కుమారుడు నారా లోకేశ్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో కూడా వైఎస్సార్‌సీపీ నాయకుల మీద,కార్యకర్తల మీద దాడులకు పాల్పడడం,రెచ్చగొట్టే విధంగా టీడీపీ నాయకులను,కార్యకర్తలను ఉసిగొల్పడం జరుగుతుందని చెప్పారు.2014 నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడం జరిగిందని అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు,లోకేశ్,మంత్రులు,శాసనసభ్యులు చేసినటువంటి అవినీతి బాగోతం మొత్తాన్ని పూర్తిస్థాయిలో కేంద్ర సంస్థలుదర్యాప్తు చేపడితే తెలుగుదేశం పార్టీ అవినీతి బాగోతం మొత్తం బట్టబయలవుతుందని తెలిపారు.రూ.119కోట్ల అవినీతికి పాల్పడినటువంటి తెలుగుదేశం పార్టీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడమే కాకుండా తెలుగుదేశం పార్టీకి కేటాయించిన గుర్తును ఎన్నికల కమిషన్ రద్దు చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,యాగంటి దేవస్థాన పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు సన్నల జనార్ధన్‌రెడ్డి,పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామోహన్‌రెడ్డి, వైసీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్,అత్తార్ జాహీద్ హుస్సేన్,ఖానిక్ తదితరులు పాల్గొన్నారు.

# యువ సాంస్కృతిక పోటీల్లో పాల్గొనండి

**- ఈనెల 14 నుంచి పోటీలు**

**నంద్యాల విద్య, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జిల్లా యువజన సంక్షేమశాఖ సెట్కూర్ అధ్వర్యంలో ఈనెల 14వ తేది నుంచి జిల్లా కేంద్రమైన నంద్యాలలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువకళాకారులకు జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సెట్కూరు సిఇఓ పివి రమణ తెలిపారు. ఈనెల 14 లోపు అన్‌లైన్‌లో డిగ్రీ కళాశాలలో గానీ నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. పోటీలలో జానపద నృత్యాలు, జానపద గీతాలు, స్టోరీ రైటింగ్ కథా రచన, పోస్టర్ మేకింగ్, చిత్రలేఖనం, పర్యావరణం, మత్తుపదార్థాల నివారణ, అజాదికా అమృత్ మహోత్సవంపై సమాజానికి సందేశం ఇచ్చే విధంగా ఉండాలి. జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలను రాష్ట్రస్థాయికి రాష్ట్రస్థాయిలో మొదటిస్థానంలో నిలిచిన విజేతలను జాతీయస్థాయికి పంపుతామన్నారు. విజేతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు, కళాకారులకు సర్టిఫికెట్‌లు అందజేస్తామన్నారు. పేర్లు నమోదు చేసుకునే యువతీ యువకులు, కళాకారులు, విద్యార్థిని విద్యార్థులు ఈనెల 14 లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరయి సాంస్కృతిక పోటీల్లో పాల్గొనాలన్నారు. ఇతర వివరాలకు ఫోన్‌నం.8688361250, 9121415234లను సంప్రదించాలన్నారు.

# ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యం

**ప్యాపిలి సెప్టెంబరు8(ప్రభాతవార్త):** ప్రజలకు సేవలను అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి అన్నారు. డోన్ నుండి పత్తికొండకు ఏర్పాటు చేసిన బస్సును శుక్రవారం ప్యాపిలిలో వైకాపా నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆర్టిసి బస్సులలో ప్రయాణించి ఆర్టీసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గతంలో డోన్ నుండి ప్యాపిలి మీదుగా పత్తికొండకు బస్సు సౌకర్యం ఉండేదని, అయితే అనివార్య కారణాల వల్ల రద్దు చేశారని పేర్కొన్నారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి జోక్యం చేసుకుని డోన్ నుండి ప్యాపిలి మీదుగా పత్తికొండకు ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆటోలలో ప్రయాణించడం ప్రమాదకరమని, బస్సులలో సురక్షితంగా గమ్యస్థానాలను చేరవచ్చని తెలిపారు. వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, డోన్ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, బోరా మల్లికార్జునరెడ్డి, ఎర్రిస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడు మానవాళికి వెలుగు రేఖలు అందించిన జగద్గురువు

**దేవనకొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మానవ జీవితం పరమార్థాన్ని తెలియపరిచి సమస్త ప్రజానీకం తరించుటకు జ్ఞానాన్ని అందించిన శ్రీకృష్ణ పరమాత్ముడు జగత్తంతటికి గురువు అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆద్వర్యంలో మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా గత నాలుగురోజులుగా జరుగుతున్న ధార్మిక,ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా మూడురోజుల పాటు శ్రీమద్రామాయణం,మహాభారతం,భగవద్గీతలపై బిటి రామచంద్రయ్య చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయవాది హోసూరు జానకి, మనోహర్,భజన గురువు బోయ కౌలుట్లయ్య,బోయ కృష్ణయ్య,బోయ జనార్ధన్,వడ్డ శ్రీరాములు,వడ్ల పెద్ద కేశవయ్య,బోయ శేఖర్,వడ్ల కృష్ణ,బొగ్గూరు ఓబుల్‌రెడ్డి,బొగ్గూరు మధుసూదన్‌రెడ్డి,గొల్ల సత్య,వసుంధర దేవి,రూపరెడ్డి, లతరెడ్డి,ప్రణతి,మహేశ్వరి,గీతాంజలి,వడ్ల కళ్యాణితో పాటు భక్తులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణపై అవగాహన సదస్సు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మహిళా గౌరవ దినోత్సవం సంధర్భంగా స్తానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్ సి.ఐ. విజయబాస్కర్ విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సి.ఐ.మాట్లాడుతు మహిళలు పై జరుగుతున్న ఆతాత్యాచారాలు, వాటి నుండి రక్షణ పొందేందుకు దిశాయాప్, మహిళా హెల్ప్ డెస్క్ ఉపయోగించుకోవడం వంటి అంశాలపై వివరించారు. అలాగే అనునిత్యం ఎక్కడ చోట జరుగుతున్న నకిలీ లోన్ యాప్‌లు, అన్‌లైన్‌లో జరిగే మోసాలు వాటి ప్రభావం పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం రమేష్‌రెడ్డి, సత్యనారాయణ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# సొసైటీ షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం(సొసైటీ)లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శుక్రవారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు.సొసైటీ ఛైర్మెన్ కంగాటి వంశీధర్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,సచివాలయం,గృహసారథుల మండల కన్వీనర్ సమీర్‌రెడ్డి,వైకాపా నాయకులు,సొసైటీ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవి పలుగు,పార పట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.24లక్షల డిసిసిబి రుణసహాయంతో నిర్మించనున్న 12 రూములతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్‌లో మరిన్ని వ్యవసాయేతర సేవలు అందించేందుకు,సొసైటీ అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ కంగాటి వంశీధర్‌రెడ్డి,వైకాపా నాయకులు బొమ్మన రవిరెడ్డి,దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఆగస్టీన్,గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, సూదేపల్లి శరభారెడ్డి,సొసైటీ సిఇఓ రామక్రిష్ణ,పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు,చెర్లకొత్తూరు గంగాధర్,రాధాక్రిష్ణారెడ్డి,జగన్‌మోహన్‌రెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,నర్సాపురం క్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, జి.యస్. ఆరిఫ్,మాలిక్‌బాష,సర్పంచ్‌లు కోటిరెడ్డి,రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీ అదినుండి మహిళా పక్షపాతి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మా తెలుగు దేశం పార్టికి మహిళలే కొండంత అని రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారము బనగానపల్లెలో బిసి ఇందిరమ్మ అద్యక్షతన మహాశక్తి ప్రోగ్రాంలో బాగంగా మహిళా సదస్సులు నిర్వహించారు. ఈసదస్సు రాష్ట్ర మాజీ మఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హాజరు కావడము జరిగింది. ఈయన గురువారము రాత్రి ప్యాపిలో సభ ముగించుకుని రాత్రి మాజీ యంయల్ఎ బిసి స్వగృహములో బస చేశారు అనంతరము శుక్రవారము ఉదయం 10గంటకు జియంఅర్ ఫంక్షన్‌హాలు నందు మహిళాసదస్సులో బాబు పాల్గొన్నారు ఈసదస్సు కోవెలకుంట్ల నుండి గడ్డం సోదరులు నేతృత్వంలో మహిళలకు పాల్గొన్నారు. ఈసందర్భముగా గడ్డంరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా పార్టి మహిళలపక్షపాతిగా పేరు పొందిందని చెప్పారు. వారే మాకు కొండంత బలమని అయన చెప్పారు. ఈయన వెంట మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి గడ్డంఅమరనాదరెడ్డి, మండల పార్టి అద్యక్షులు మద్దిలేటి, రాజశేఖరు,మురళీ, సౌదరదిన్నె బండ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# ఈక్రాఫ్ తప్పనిసరి

**చాగలమర్రి, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** ప్రతి రైతు తప్పనిసరిగా తాము సాగుచేసుకుంటున్న పంటలకు ఈక్రాఫ్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి కోరారు.శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని రెండవ రైతుభరోసా కేంద్రం నందు మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈక్రాఫ్ యొక్క ప్రాముఖ్యత మరియు వివిధ పథకాలకు ఈ పంట నమోదు అవసరమని తెలిపారు.రైతులు ప్రతిఒక్కరు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 15లోపు ఈక్రాఫ్ నమోదు చేయించుకోవాలని తెలిపారు.పీఎం కిసాన్,ఈకేవైసీ పూర్తికాని రైతులు నగదు జమ కావాలంటే తప్పకుండా మీ దగ్గరలోని మీ సేవ కేంద్రం నందుగాని,రైతుభరోసా కేంద్రం నందు గాని నమోదు చేయించుకోవాలన్నారు.రైతుభరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని,రైతులు నాటే విత్తనం,ఉపయోగించే ఎరువుల నాణ్యత పరిక్షించుకోవాలి అనుకునేవారు ఆళ్లగడ్డలో ఉన్న అగ్రికల్చర్ ల్యాబ్ నందు ఉచితంగా పరీక్ష చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో నాగేంద్రప్రసాద్,పశువైద్యాధికారి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గంలో టిడిపిని గెలిపించాలి

**ప్యాపిలి సెప్టెంబరు8(ప్రభాతవార్త):** డోన్ నియోజకవర్గం నుండి టిడిపిని గెలిపించి జెండాను ఎగురవేస్తామని టిడిపి నాయకులు గడ్డం అంకిరెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్యాపిలిలో చంద్రబాబు సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్తి ధర్మారం సుబ్బారెడ్డిని గెలిపిస్తే ప్యాపిలి పట్టణంలో తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సెంటున్నర స్థలాన్ని ఇస్తామని ప్రకటించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైకాపా దుర్మార్గ పాలనకు రానున్న ఎన్నికలలో చరమగీతం పాడతారని తెలిపారు. టిడిపిని అత్యధిక స్థానాలలో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా డోన్ నుండి ధర్మారం సుబ్బారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేస్తామని ప్రకటించారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు గండికోట రామసుబ్బయ్య, గొల్ల రామ్మోహన్, చిన్న సుంకయ్య, నాగేంద్ర, ఖాజాపీర్, ఎస్‌కె.వలి, కోంగలపల్లె మధు, పుల్లయ్య, సుంకన్న పాల్గొన్నారు.

# పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలి

**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని మండల తహశీల్దార్ శివరాముడు అన్నారు.మండలంలోని చెరుకులపాడు,కొసనాపల్లి గ్రామాల్లో పంట నమోదు ప్రక్రియను ఆయన మండల వ్యవసాయాధికారి (ఏఓ)అక్బర్‌బాషతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పంట సాగుచేసిన ఏ ఒక్క రైతుని వదలకుండా పంట నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఆర్‌బికె సిబ్బంది,విఆర్‌ఓ,సర్వేయర్ సమన్వయంతో పంట నమోదు చేయాలన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులు మీ గ్రామంలోని ఆర్‌బికెలో సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనాంభూములు, దేవాదాయభూములు, వక్ఫ్‌భూములు, డి.పట్టా.రిజిష్టర్ పత్రాల ద్వార ఉన్న భూములు సాగుచేస్తున్న రైతులకు సైతం పంట నమోదు చేయాలని ఆర్‌బికె సిబ్బందిని ఆదేశించారు.పంట నమోదు చేసుకున్న వారికే ప్రభుత్వం అందించే రాయితీలు వస్తాయన్నారు.లేనిపక్షంలో రావన్నారు.

**-వెల్దుర్తిలో ఎరువుల దుకాణాల తనిఖీ... :** వెల్దుర్తి పట్టణంలోని శ్రీనివాస ఆగ్రో ఏజెన్సీ,శ్రీ వెంకటేశ్వరఫెర్టిలైజర్స్,శ్రీ రేణుకామాత ఆగ్రో ఏజెన్సీలు,ఎరువులు.పురుగుల మందు దుకాణాలను మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.స్టాక్‌బోర్డులో ఎరువుల ధరలు,స్టాక్ వివరాలు పొందుపరచలన్నారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ అనుమతి ఉన్న ఎరువులను,పురుగుల మందులను అమ్మలని దుకాణదారులను ఆదేశించారు.రైతులకు ఎరువులను ఈ పాస్ యంత్రాల ద్వారానే విక్రయించాలన్నారు.నాణ్యతా ప్రమాణాల నిమిత్తం పురుగుల మందు నమునాలను ఆయన సేకరించారు.

# కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళ అరెస్ట్

**ఆదోనిటౌన్, సెప్టెంబర్08, ప్రభాతవార్త ;** ఆదోని మండలంలోని పెద్దతుంబళం గ్రామంలో శుక్రవారం జి.మునీంద్రమ్మ వద్ద 32 ఓసీ డీలక్స్ విస్కీ కర్నాటక మద్యం ప్యాకెట్లను గుర్తించి, ఆమెను అరెస్టు చేసినట్లు సెబ్ సిఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం కలిగి ఉన్నా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దేవనకొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా సూచించారు. శుక్రవారం నేలతలమర్రి గ్రామంలోని హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసి డ్రైడేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వైద్యసేవలు అందించాలన్నారు. అలాగే ప్రతిఒక్కరికి సీజనల్ వ్యాధులు గూర్చి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ రంగస్వామి,ఎంఎల్‌హెచ్‌పి,ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

# క్రాంతి వికలాంగుల స్కూల్ ఫౌండర్ చైర్మన్ మృతి

**వెలుగోడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని క్రాంతి వికలాంగుల స్కూల్ ఫౌండర్ మరియు చైర్మన్ కె.ఎం.డి.షరీఫ్(బుడెబా)శుక్రవారం అకస్మికంగా మృతి చెందారు. దాదాపు 35 ఏళ్ళుగా ఆయన స్కూల్‌కు ఫౌండర్‌గా చైర్మన్ సేవలు అంధించారు. ఈ విషయం తెలిసిన శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి.లాలం రమేష్, ఎం.పి.టి.సి. చాంద్‌బాష, వెలుగోడు వైకాపా మండల అధ క్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇలియాస్‌ఖాన్, అచ్చయ్య, దస్తగిరి, విజయబాస్కర్‌రెడ్డి, శ్రీనుతో పాటు పలువురు ఘన నివాళీలు అర్పించారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

**హాలహర్వి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగే వినాయక చవితి ఉత్సవాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని హాలహర్వి ఎస్ఐ నాగేంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 18,19న వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లోని వీధుల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా నాటుసారా,కర్ణాటక మద్యం విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. వినాయక చవితి ఉత్సవాల అనుమతి కోసం మీసేవాలో చలానా కట్టి పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గోవర్ధన్,నాయక్, విజయ్‌కుమార్,అయ్యస్వామి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలి

**ఆదోని రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎంఐజి కాలనీలో ఆదిత్య నర్సింగ్ హోం వద్ద రోడ్డుపక్కనున్న రూ.కోటి విలువైన స్థలం కబ్జాకు గురైందని ఈ స్థలాన్ని కాపాడాల్సిన భాద్యత అధికారులపై ఉందని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ స్థలం పక్కన ప్రవహిస్తున్న వంకను మరోవైపుకు మళ్లించడంతో ఈ స్థలం కబ్జా కావడానికి మార్గం సుగమమైందన్నారు. కావున అధికారులు ఈ స్థలాన్ని ఓ కంట కనిపెట్టి కబ్జాకు గురైన స్థలంలో ఒక లైబ్రరీ నిర్మించాలని ఆయన కోరారు.

# కల్లుకుంటలో గడప-గడపకు మన ప్రభుత్వం

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో శుక్రవారం ఎంపిడిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడవరోజు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి తనయుడు ప్రదీప్‌రెడ్డి హాజరయ్యారు.వైసిపి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన నాలుగేళ్ళ కాలంలో ప్రజలకు చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలను బుక్‌లెట్ రూపంలో ప్రజలకు అందజేశారు.అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు అధికారులు.నాయకుల దృష్టికి తీసుకవచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు.అర్హులైన ప్రతిఒక్కరికి వందశాతం సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గజేంద్రరెడ్డి, చంద్రశేఖర్ ఆచారి, పూజారి ఈరన్న, సర్పంచ్ ఇస్మాయిల్, లక్ష్మణ్ణ, శేర్‌ఖాన్,అమీర్‌ఖాన్,నరేష్, విజయ్‌కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గరికపాటి రాజారావు వర్ధంతి

**పత్తికొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

పట్టణంలో కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి భవనం నందు పత్తికొండ ప్రజా నాట్యమండలి సమక్షంలో గరికపాటి రాజారావు 60వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ప్రజానాట్యమండలి కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దస్తగిరి,వెంకటేశ్వర్‌రెడ్డి,సిఐటియు అడ్వకేట్ కాశీ విశ్వనాథ్,రైతు సంఘం మండల అధ్యక్షులు రాముడులు మాట్లాడుతూ ప్రజా కళాకారులు గరికపాటి రాజారావు ఆదర్శనీయులని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అదేవిధంగా హోసూరు కళాకారుడు గాయకుడు డోలక్ శివ నంది బంగారు పతకం అవార్డుకు ఎంపికైనందుకు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మధు,నరసింహ,ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి తాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అకస్మికంగాతనిఖీ చేసిన మండల విద్యాశాఖాదికారి

**పగిడ్యాల, సెప్టంబర్ 8, ప్రభాతవార్త :** పగిడ్యాల కస్తూర్బాపాఠశాలను మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, మురళీమోహన్‌రెడ్డి, శుక్రవారం అసక్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను విద్యార్థినీల గదులను పరిశీలించారు. వంట ఏవిధంగా చేస్తున్నారనీ వంటవారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలకు రుచికరమైన వంటచేశారాఅనీ రుచిచూసి భోజనం చేశారు. విద్యార్థినీలను అడిగితెసులు కున్నారు. ప్రతిరోజు భోజనం సక్రమంగా పెడుతున్నారాలేదా మెను ప్రకారం రుచికరంగా పెడుతున్నారా అపీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి -2, మురళీమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉష పాల్గొన్నారు.

# పెన్షన్‌దారుల కళ్లల్లో ఆనందాన్ని నింపిన సిఎం జగన్

**తుగ్గలి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** పెన్షన్‌దారుల కళ్లల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆనందాన్ని నింపారని జొన్నగిరి వైసిపి నాయకుడు జొన్నగిరి గుంత రఘు అన్నారు. శుక్రవారం జొన్నగిరి సచివాలయంలో సచివాలయ పంచాయతీ సెక్రటరీ పద్మావతి,వెల్ఫేర్ అసిస్టెంట్ కమల్ తేజలతో కలిసి ఆయన అర్హులైన 13మంది నూతన పెన్షన్‌దారులకు నగదును అందచేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు గుంత రఘు మాట్లాడుతూ సిఎం జగనన్న పాలనలో సంక్షేమ పథకాలకు ఎలాంటి అవినీతికి తావులేకుండ అర్హతే ప్రమాణికంగా ఇతర సంక్షేమ పథకాలను జగనన్న ప్రభుత్వం నిజాయితీగా నిష్పక్షపాతంగా లబ్దిదారులకు అందచేస్తుందని అన్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి సిఎంగా,ఎమ్మెల్యే శ్రీదేవమ్మను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పెన్షన్‌దారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లిలో శుక్రవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో జరిగిన వ్యవసాయ సలహా మండలి జడ్పీటిసి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకునేలా చూడాలని,అలాగే రైతులకు ఎరువులు అందుబాటులోఉండేలా చూడాలని రైతు భరోసా కేంద్ర సిబ్బందికి సూచిస్తూ రైతులు కూడా దీనిని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి సూచించారు. అనంతరం ఏఓ కె.మహేష్ మాట్లాడుతు ఖరీఫ్ సీజన్లో పంటలలు సాగు చేసిన రైతులు అందరు తప్పకుండా స్తానిక రైతు కేంద్రాలలో పంట నమోదు చేసుకోవాలని, పి.యం.కిసాన్ పెండింగ్ ఉన్న రైతులు త్వరగా అప్డేట్ చేసుకోవాలని, పంటలకు వేయ వలసిన మందులలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజనంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి-బిఎస్ఎఫ్

**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజనంలో అక్రమాలకు పాల్పడిన వంట ఏజెన్సీ వారిపై,పర్యవేక్షణ లేని ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.విజయభాస్కర్ ఎంఎస్ఎఫ్,ఆర్ఎస్ఎఫ్ నాయకులు శివన్న,జయరాముడులు అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బాలుర,బాలికల ఉన్నతపాఠశాలల్లో శుక్రవారం వారు మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వారు కడుపునిండా భోజనం పెట్టడం లేదని విద్యార్థులు విద్యార్థి సంఘాలకు చెబితే తరువాత మీ సంగతి చెబుదామని తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి క్యారియర్‌లు తెచ్చుకుంటున్నారన్నారు. ఉడకని గుడ్డు పెట్టడంతో వాసన వస్తున్నాయన్నారు.సాంబారులాంటి పప్పు,ఉడకని అన్నం వారికి పెడుతున్నది తాము గమనించామన్నారు.ఒకసారే అన్నం పెడుతున్నారని ఆకలిని తట్టుకోలేని విద్యార్థులు మరలా వెళితే అన్నం అయిపోయిందంటున్నారన్నారు.దీంతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు విద్యార్థుల ఆకలి మంటను తీర్చాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 11న మండల స్థాయి ఎంపికలు

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎంపికలు జరుగుతాయని మండల కో-ఆర్డినేటర్ పి.శ్రీనువాసులు ఓ ప్రకటనలో తెలిపారు. జూపాడుబంగ్లా మండలంలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల బాలబాలికలకు ఎంపికలు చేయడం జరుగుతందన్నారు. బాలుర 12వ తేదీన బాలికలు యు-14, యు-17, విభాగాలలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ , త్రోబాల్, టెన్నీకాయిట్, యోగా, అథ్లెటిక్స్ మొదలగు క్రీడాంశాలలో మండలంలోని ప్రభుత్వ స్కూల్ ఆవరణంలో టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ జరుగుతాయని ఆయన తెలిపారు.

# రాయలసీమ ద్రోహి జగన్..!



**నంద్యాల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఈనాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం దోపిడికి దుర్మార్గానికి తెరలేపి ప్రజల పాలిట శాపంగా మారిందని నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు విద్యుత్ కోతలతో ప్రజలు సతమతం అవుతుంటే ఈ సైకో ముఖ్యమంత్రి లండన్‌లో తిరుగుతున్నారని పరిశ్రమలను రాష్ట్రం నుంచి పారద్రోలిన ఈ ముఖ్యమంత్రిని ప్రజలు తరిమే రోజు దగ్గరలో ఉందని మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పట్టణంలో ఫిరోజ్ అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం బనగానపల్లె నుంచి నంద్యాలకు చేరుకున్న చంద్రబాబుకు నంద్యాల ప్రజలు అఖండస్వాగతం పలికారు. వేలాది మంది సభ ప్రాంగణానికి తరలివచ్చారు. రాజ్ థియోటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అలస్యంగా వచ్చినప్పటికి ప్రజలు ఎదురుచూపులు చూశారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని తరమికొట్టెందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాండ్ర శివానందరెడ్డి, ప్రముఖ న్యాయవాది లీగల్‌సెల్ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి. వైసీపీ నుండి 2000 వేల మంది అనుచరులుతో టిడిపి పార్టీలోకి వచ్చిన వహిద్‌లు ప్రసంగించారు. ఈముఖ్యమంత్రి కరుడుగట్టిన నేరస్థుడు అంటూ పలికారు. నేరస్థులకు ప్రజలను ఇబ్బంది పెట్టె మనస్థత్వం ఉంటుందని పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి ఈ ముఖ్యమంత్రి అంటూ పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి తప్పా ఈ ప్రభుత్వంలో ఏ మాత్రం అభివృద్ధి లేదని పేర్కొన్నారు. ప్రజలపై పన్నుల భారం వేసి ఆనందంగా ఉన్న ముఖ్యమం త్రిని ప్రజలు తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమకు పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేస్తే ఈముఖ్యమం త్రి పరిశ్రమలు రాకుండా తరమికొట్టారని ఈలాంటి ముఖ్యమంత్రి ప్రజలను పాలించే అర్హత లేదని అన్ని రంగాలు వెనకబడిపోయాయని పేర్కొన్నారు. ఎన్నికలముందు ఒక మాట, ఎన్నికల తరువాత మరోమాట మాట్లాడుతున్న ఈ ముఖ్యమంత్రిని పారద్రోలుదామని పేర్కొన్నారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నేను కట్టిస్తే ఈస్టిక్కర్ ముఖ్యమంత్రి తనపేరు వేసుకోవడం విశేషమన్నారు. కరెంటు చార్జీలు విఫరీతంగా పెంచి ప్రజలపై పెనుభారం మోపి విద్యుత్ కోతలు పెట్టి ప్రజలను హింస్తున్నారని ఆరోపించారు. రూ.6 వేల కోట్లతో సోలార్ పార్కును ఏర్పాటు చేశామని, రూ.365 కోట్లుతో ఇంటిగ్రేటెడ్ పరిశ్రమలు ఏర్పాటు చేశామని, గోదావరి నీళ్ళను శ్రీశైలం ద్వారా రాయలసీమ ప్రాంతానికి తరలించానని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు అన్నారు మాట తప్పారు. 200 యూనిట్లు ఉచితం అన్నారు ఎగ్గొట్టారు. వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఒక నెల క్రితం టమోట రూ.100లు పలికితే నేడు కేజి రూపాయ కూడ పలకడం లేదని రైతులను పట్టించుకోని ఈప్రభుత్వం మనకు అవసరమా అన్నారు. జిల్లాలో ఓ ఆర్థికమంత్రి పిట్టల కథలు చెబుతున్నారు. మరో మంత్రి దౌర్జన్యాలు, భూ అక్రమణలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఒక్కొక్క మం త్రిని పేరుపెట్టి వారిని విమర్శించారు. ఈ చెత్త ప్రభుత్వాన్ని అసమర్థ ప్రభుత్వాన్ని తరిమెద్దామన్నారు. ఓ మంత్రి గురువుకంటే గుగూల్ గొప్పని చెబుతారని ఏమైనా తెలివితేటలున్నాయా అని ప్రశ్నించారు. సండే ఎమ్మెల్యే ఏ అభివృద్ధి సాధించారంటూ ప్రశ్నించారు. భూమా నాగిరెడ్డి సమయంలో నంద్యాలలో కొన్ని కోట్ల రూపాయలతో రోడ్ల వెడెల్పు, టిడ్కో గృహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి, మాజీ మంత్రి అఖీల ప్రియ, జగత్‌విఖ్యాత్‌రెడ్డి, ఎవి సుబ్బారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.

- సండే ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి సాధించారు...
- అవినీతికి నిలయం ఈ వైసీపీ ప్రభుత్వం....
- నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్‌చార్జీలు అమాంతం పెంచారు
- వైయస్‌ఆర్ పార్టీ నాయకుల బట్టలు విప్పి ప్రజల ముందు నిలబెడతా
- నంద్యాల బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



## రాష్ట్రస్థాయిలో జిల్లాకు పథకాలు తీసుకురావాలి



**కర్నూలు క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** క్రీడాస్ఫూర్తిని కనబరిచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు పథకాలు తీసుకురావాలని సీనియర్ అడ్వకేట్ శ్రీదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు క్రీడా దస్తులను అందజేశారు. ఈసందర్భంగా సీనియర్ అడ్వకేట్ శ్రీదర్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 9 నుంచి 10 వరకు నెల్లూరు జిల్లా కావలిలో జరిగే 43వ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరుతేవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ సిఇఒ రమణ పతకాల తీసుకురావాలని కోరారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రధాన శిక్షకులు శ్రీనివాసులు షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్‌నాయుడు, షూటింగ్ బాల్ ప్రతినిధులు నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి, దీప్తి, ఉమా సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి ఇళ్ళస్థలాలను అందిండచమే ప్రభుత్వ లక్ష్యం



**నంద్యాల క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పేదలందరికి ఇళ్ళస్థలాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పుసులూరు గ్రామానికి చెందిన 5 కుటుంబాలకు తమ కార్యాలయంలో ఇళ్ళపట్టాలు అందజేశారు. జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివి అన్నారు. ప్రధానంగా అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కళను నేరవేర్చడమే లక్ష్యంగా ముందుకు ప్రభుత్వాన్ని సాగిస్తున్నామన్నారు. ఇళ్ళ స్థలాలు కేటాయించడమే కాకుండా వారికి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఇళ్లు నిర్మించుకునేందుకు అధికారులకు సిఫారసు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామసుబ్బయ్య, ఎంపిటిసి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం



**నంద్యాల క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె రైల్వే పాత గేటు వద్ద రైల్వే పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడివుంది. సుమారు 40 నుండి 50 సంవత్సరాల వయసుపైబడి ఉందని మృతుడు ఆత్మహత్యనా? ప్రమాదవశాత్తు రైలు నుండి పడ్డారా అన్న కోణంలో జిఆర్‌పి పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది. ఈమేరకు జిఆర్‌పి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి జిల్లా అధ్యక్షునిగా కునిగిరి నీలకంఠ



**కర్నూలు రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా బిజెపి నూతన అధ్యక్షునిగా కునిగిరి నీలకంఠ నియమితులయ్యారు. కునిగిరి నీలకుంఠ అఖీల భారత విద్యార్థి పరిషత్‌లో యువ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, గత రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా అలాగే 2019లో ఆదోని అసెంబ్లీ నుండి బిజెపి పార్టీ తరుపున పోటీ చేశారు. అదేవిధంగా తిరుపతి జిల్లా ఇంచార్జ్‌గా కూడా సేవలు అందించారు. గత ఎన్నికల్లో 200కి.మీలు పాదయాత్ర చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆశీస్సులతో జిల్లా అధ్యక్షునిగా రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కర్నూలు జిల్లాకు రథసారధిగా వ్యవహరించనున్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షురాలు పురందేశ్వరికి కునిగిరి నీలకంఠ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భార్య స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని భర్త ఆత్మహత్యాయత్నం

**మంత్రాలయం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో భార్య తనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని భర్త ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వివరాల మేరకు గ్రామానికి చెందిన బెస్త ఉరుకుంద అనేవ్యక్తిపై భార్య కుటుంబ సమస్యలతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో అవమానంగా భావించిన ఉరుకుంద ఇంటిలో ఉన్న క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. అయితే ఉరుకుంద ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాడు. ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు తెలిసింది.

## కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం

**కర్నూలుకలెక్టరేట్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** ఈనెల 11వ తేది కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని అలాగే జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు ఐటీ శాఖ నోటీసులపై ఎందుకు మౌనం

**:- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కర్నూలు రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు ఐటి శాఖ నుండి నోటీసులు వస్తే ఎందుకు మౌనం వహిస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం కర్నూలు మండలంలోని స్టాంటనపురంలో స్థానిక కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నోటీసులపై పురందేశ్వరి కానీ, లోకేష్ కానీ, చంద్రబాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ కానీ నోరు మెదపడం లేదు ఎందుకని ప్రశ్నించారు. పాదయాత్రలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని పుంగనూరు, భీమవరం ప్రాంతాల్లో జరిగిన గొడవలే ఇందుకు నిదర్శనమని ఈ గొడవల ద్వారా శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడాలని వారు అల్లరి మూకలను రెచ్చగొట్టి పోలీసులపైన కూడా దాడులు చేయిస్తున్నారని అన్నారు. జనంలో చంద్రబాబునాయుడుకి ఇమేజ్ ఏమీ లేదని దానికి అమడగుంట్ల, కోడుమూరు పట్టణంలో ఎవరు అతని యాత్రను పెద్దగా పట్టించుకోలేదన్నారు. లోకేష్‌బాబు పాదయాత్రలో నాపై తప్పుడు ఆరోపణలు చేశారని బి తాండ్రపాడు గ్రామంలో గంగమ్మ చెరువును నేను కబ్జా చేశానని నాపై అసత్య ఆరోపణలు చేశారని లోకేష్ అన్నారని తాను ఎక్కడ కబ్జాలకు పాల్పడింది లేదని అన్నారు. కబ్జా నాయకులు టిడిపి పార్టీలో ఎదురు విష్ణువర్ధన్‌రెడ్డి అనేక అక్రమాలు చేస్తుంటే అతడిని కబ్జాదారుడు అనుకోకుండ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక నాపై బురద జల్లుతున్నారన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి గార్గేయపురం చెరువులో 5.25ఎకరాలు వేరొకరి నుండి కొని తన మనవళ్లపై రిజిస్ట్రేషన్ చేశారని, సుంకేసుల గ్రామంలో 2011లో పునరావాస కేంద్రం కింద 70ఎకరాలలో ఇంటి పట్టాలు ఇస్తే ఆ ఇంటి పట్టాలు పేదలకు పంపిణీ చేయకుండ తన ఇంట్లో పెట్టుకున్నారో..మరి ఎక్కడ పెట్టుకున్నారో.. ఎదురు విష్ణువర్ధన్‌రెడ్డిని అడగాలన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొనలేక తనకు ప్రజల్లో ఉన్న మంచి పేరుని జీర్ణించుకోలేక ఎదురు విష్ణువర్ధన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతూ అనేక భూకబ్జాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

## చంద్రబాబును అరెస్టు చేయాలి

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** ప్రతి సభలో ప్రజలను రెచ్చగొడుతున్న చంద్రబాబునాయుడు, లోకేష్‌లను వెంటనే అరెస్టు చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆమె మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సచివాలయం, గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి, వైకాపా నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పుంగనూరు, భీమవరంలో హింసను ప్రేరేపించడమే కాకుండా లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా నిర్వహిస్తున్న పోలీసులపైన దాడి చేసి వాళ్ల రక్తం కళ్లచూశాడన్నారు. పుంగనూరులో చంద్రబాబు కనుసన్నల్లో దౌర్జన్యాలకు తెగబడగా, భీమవరంలో లోకేష్ ప్రోద్బలంతో అల్లర్లు పెట్రేగిపోయాయన్నారు. చంద్రబాబు, లోకేష్‌లు తమ యాత్రల్లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ తమ కార్యకర్తలను కేసులు పెట్టించుకోండి మీకు పదవులు ఇస్తాం అని రెచ్చగొడుతూ రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి గొడవలు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోని వారిద్దరిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, సచివాలయం, గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఆగస్టీన్, గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, సూదేపల్లి శరభారెడ్డి, పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు, చెర్లకొత్తూరు గంగాధర్, రాధాక్రిష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, జి. యస్. ఆరిఫ్, మాలిక్‌బాష, సర్పంచ్‌లు కోటిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గనను అప్పుల మంత్రి అనడం సరికాదు

**ప్యాపిలి సెప్టెంబరు8(ప్రభాతవార్త ):** రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అప్పుల మంత్రి అని చంద్రబాబునాయుడు సంభోదించడం సరికాదని ఏపిఐఐసి డైరెక్టరు బోరెడ్డి పుల్లారెడ్డి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డిలు అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్యాపిలి పట్టణంలో, మండలంలో చేసిన అభివృద్ధి చంద్రబాబుకు కనిపించలేదాని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి ఏ ప్రభుత్వ హయంలో జరగలేదని గుర్తు చేశారు. ప్యాపిలిలో బుగ్గన వేసిన రోడ్డుపైన ప్రయాణించి మాట్లాడిన చంద్రబాబుకు రోడ్డు కనిపించలేదా అని నిలధీశారు. ప్రతిపక్షనేతగా ప్రభుత్వానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వకుండ బుగ్గనపై అవాస్తవాల ఆరోపణలు చేయడం తగదన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో అభివృద్ధి చేయకుండ దోచుకున్న పచ్చనాయకులకు లోకమంతా పచ్చగా కనిపించినట్లు చంద్రబాబుకు అభివృద్ధి కనిపించడం లేదన్నారు. డోన్ నియోజకవర్గంలో బుగ్గన విజయం సాధించడం ఖాయమని స్పష్టం చేశారు. బుగ్గనపై పోటిచేసే టిడిపి నాయకులకు డిపాజిట్లు కూడ రావని తెలిపారు. ఇప్పటికైన ప్రతిపక్ష నాయకులు అభివృద్ధికి సహకరించాలని సూచించారు. రానున్న ఎన్నికలలో టిడిపి నాయకులకు ప్రజలే తగిన బుద్ది చెపుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మండల సలహా కమిటి అధ్యక్షులు మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి , నరసింహులు, పర్వతం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం



**పత్తికొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా బనగానపల్లెలో పర్యటించారు. ఈ కార్యక్రమానికి కెఈ శ్యాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం ప్రచారంలో మొదటి స్థానంలో ఉందని బనగానపల్లె సమావేశంలో తెలియజేశారన్నారు. 2024లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేయడం తథ్యమన్నారు.

## పోలూరు యువదంపతులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**బేతంచెర్ల, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ విధేయులుగా పనిచేస్తూ ఉన్న పోలూరు కుటుంబంలోని యువదంపతులను తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం బనగానపల్లెలో ఆశీర్వదించారు. పోలూరు పద్మావతమ్మ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి దంపతుల కుమారుడైన పోలూరు చైతన్య, శ్వేత అనే యువ దంపతులకు ఈనెల 1వ తేదిన వివాహమైంది. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉన్నప్పటి నుండి పోలూరు కుటుంబీకులు బంధుత్వంతోపాటు రాజకీయ సంబంధాలు కలిగి ఉండేవారు. దీంతో చంద్రబాబు నాయుడికి వివాహ ఆహ్వానం అందించడం జరిగింది. అయితే బిజీ కారణంచేత బనగానపల్లెకు యువదంపతులను పిలిపించుకుని ఆశీర్వదించడం జరిగిందని తెలుగుదేశం నాయకులు తెలిపారు. వారితోపాటు పోలూరు రాఘవరెడ్డి, తిరుమలేశ్వరచౌదరి తదితరులు ఉన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో గుంతకల్లు డిఆర్ఎం



**మంత్రాలయం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్ కుటుంబ సమేతంగా వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డితో కలిసి శుక్రవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. అంతకుముందు ఆయన మంత్రాలయం రోడ్ రైల్వే స్టేషన్ను తనిఖీ చేశారు. వీరివెంట సీనియర్ డిఈఎన్ కో-ఆర్డినేటర్ అకిరెడ్డి, సీనియర్ డిఈఈ టిఆర్‌డి సురేంద్ర, ఏఎస్ఎం సిద్దారెడ్డి రైల్వే అధికారులుతదితరులు ఉన్నారు.

## నంద్యాల ప్రజల చిరకాల వాంఛ నేరవేరింది

-బెస్టు మెడికల్ కళాశాలగా తీర్చిదిద్దాలి



**నంద్యాల క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ప్రజల చిరకాల కల నేరవేరిందని చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికింపతగిన రోజని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రారంభమైన మెడికల్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల మెడికల్ కళాశాలను ఈనెల 14వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారని తెలిపారు. నంద్యాల వాసుల దశబ్దాల కలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నేరవేర్చారని తెలిపారు. నంద్యాలలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రతిపక్షాలు ఎన్నో అడ్డంకులు కల్పించాయని వాటన్నింటిని అధికమించి నిర్మాణాన్ని శరవేగంగా చేపట్టామన్నారు. ఈఏడాది అడ్మిషన్లు జరగవని అనేక అనుమానాలను ప్రతిపక్షాలు రేకేత్తించారు. ఒక చాలెంజ్‌గా తీసుకొని ఈఏడాది అడ్మిషన్లు జరిపామన్నారు. నంద్యాలమెడికల్ కళాశాలను ఎంపిక చేసుకున్న ప్రతి మెడికల్ విద్యార్థిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలలో దశలవారిగా విద్యాపరమైన హాస్టల్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఎటువంటి సమస్య వచ్చినా విద్యార్థులు సంకోచం చెందకుండా కళాశాల ప్రిన్సిపాల్‌కు, ప్రొఫెసర్లకు తెలియజేయాలన్నారు. నంద్యాల బెస్టు కళాశాలగా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, డా.లక్ష్మీప్రసన్న నందకుమార్, ప్రొఫెసర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షులుగా కునిగిరి నీలకంఠ



**ఆదోనిటౌన్, సెప్టెంబర్08, ప్రభాతవార్త ;** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలకు నూతన బీజేపీ జిల్లా అధ్యక్షులను నియమించారు. ఈ నేపథ్యంలో గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కునిగిరి నీలకంఠని కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులుగా రాష్ట్ర పార్టీ కోర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కునిగిరి నీలకంఠ 2014లో బీజేవైఎం కర్నూలు జిల్లా అధ్యక్షులుగా రాజకీయ అరంగేట్రం చేశారు. అనంతరం 2015లో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం 2017, 2019లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా రెండు పర్యాయాలు పనిచేసిన అనుభవం ఉంది. 2019 ఎన్నికల్లో ఆదోని నుంచి ఎమ్మెల్యేగా బీజేపీ నుంచి పోటీ చేశారు. అనేక హిందుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆదోనిలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు, దసరా నవరాత్రుల ఉత్సవాలు మరియు వినాయక చవితి ఉత్సవాల్లో కీలక హిందుత్వ నేతగా ఎదిగారు. అనేక సంవత్సరాలుగా సొంత వ్యాపారాలు వదిలేసుకుని బీజేపీ పార్టీ కోసం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సూచన మేరకు నిరంతరం పర్యటనలు చేసి నేడు బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా నియమితులైనందున జిల్లావ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.

## డిపాల్ హైస్కూలులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు సెప్టెంబర్8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డిపాల్ హైస్కూలులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన పాదర పాల్, డిపాల్ హైస్కూలు ప్రిన్సిపల్ జైసన్, పాదర్ వినిత్ సెబాస్టిన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాని పురస్కరించుకున్నారు. సర్వపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజల్వన చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిద నృత్యాలతో సంస్కృతిక కార్యక్రమాలతో అలరింపజేశారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ గురువు నేర్పిన చదువులు భవిష్యత్‌ను తీర్చిదిద్దుతాయని గుర్తు చేశారు. గురువు పుజోత్సవం గురించి వివరించారు. దేశానికి రాష్ట్రపతిగా సేవలు అందించిన సర్వేపల్లి రాధకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి ఉన్నత స్థాయి శిఖరాలకు వెళ్లారని గుర్తు చేశారు. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన రాధకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పలువురుకి ఆదర్శంగా నిలిచారన్నారు. నేటి యువతరం విద్యార్థినీ, విద్యార్థులు క్రమ శిక్షణ చదువులతో పాటు తమ గమ్య లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.